
# చండీ శతకాన్ని సంస్కృతంలో రాసినది ఎవరు?

## విజేత

For Feedback...
vijetha.nt@gmail.com


సిలివేరు లింగమూర్తి
విషయ నిపుణులు
9951061289



## ఇండియన్ హిస్టరీ

1. భారత్‌కు ఏథెన్స్ నగరం లాంటిదని కాశీని వర్ణించిన పాశ్చాత్యుడు? - బెర్నియర్
2. 'ఇతిమద్-ఉద్దౌలా' అనే సమాధిని నిర్మించిన మొగల్ రాణి ఎవరు? - నూర్జహాన్
3. మొగల్స్ కాలంలో (1650లో) 'కవి కుల కల్పద్రుమాన్ని' ఎవరు రచించారు? - చింతామణి త్రిపాఠి
4. హైదరాబాద్‌లోని ముసారాంబాగ్ ఫ్రెంచి సైనికుడైన ఎవరి సమాధి పేరుతో పిలువబడుతుంది? - మెన్ సియర్ రేమండ్
5. హైదరాబాద్ నగర పరిసరాల్లో పెంచబడుతున్న మేలుర కపు ద్రాక్ష తోటలకు ఏమని పేరు? - అనాబ్ షాహీ
6. హుస్సేన్‌సాగర్ కట్టపై (ట్యాంక్‌బండ్) రోడ్డును ఎప్పుడు వేయించారు? - 1575లో
7. 'ఆంధ్ర సారస్వత నిలయం' అనే గ్రంథాలయాన్ని 'నీల గిరి' (నల్లగొండ)లో స్థాపించిన వ్యక్తి? - షబ్నవీస్ వెంకట రామనరసింహారావు
8. చందూరులో రావి నారాయణరెడ్డి సాయంతో ఒక హరి జన పాఠశాలను స్థాపించిన విజ్ఞాని? - అంబటిపూడి వెంకటరత్నం
9. బ్రహ్మర్షి వెంకటరత్నం నాయుడు 1885లో చెన్నపురి క్రైస్తవ కళాశాలలో చదువుతున్నప్పుడు ఎవరి ప్రభావం ఆయనపై బాగా ఉండేది? - డాక్టర్ మిల్లర్
10. దేవదాసు (ఏఎన్నార్) సినిమా దర్శకుడు వేదాంతం రాఘ వయ్య కృష్ణాజిల్లా కూచిపూడిలో ఎప్పుడు జన్మించారు? - 1919, జూన్ 14
11. సరోజినీనాయుడు కూతురు 'పద్మజానాయుడు' 1900, నవంబర్ 17న జన్మించారు. ఆమెకు పద్మవిభూషణ్ పుర స్కారం ఎప్పుడు లభించింది? - 1962లో
12. 1757లో ఈస్టిండియా కంపెనీ, విజయనగర సంస్థానాధీ శులకు 'పద్మనాభయుద్ధం' జరగగా.. ఈ యుద్ధానికి ప్రత్య క్షసాక్షి చల్లా లక్ష్మీనరసింహకవి. ఆయన రాసిన గ్రంథాలు ఏవి? - పద్మనాభయుద్ధం, విజయరామ చరిత్ర
13. భర్తృహరి సుభాషితములేగాక రామేశ్వర మహాత్మ్యం, విశ్వామిత్ర చరిత్ర, సూర్య శతకం, గంగామహాత్మ్యం, విశ్వేశ్వరోదాహరణం, నరసింహ దండకం, కాశీ దండకం, ఆదిత్య హృదయం, రామ విలాసం అనే గ్రంథాలు రాసినది ఎవరు? - ఏనుగు లక్ష్మణకవి (1740-1800)
14. సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు కేవీ రెడ్డి 1912 జూలైలో తాడిపత్రిలో జన్మించారు. భక్త పోతన, యోగి వేమన, శ్రీకృష్ణసత్య, దొంగరాముడు, శ్రీకృ ష్ణార్జునయుద్ధం, భాగ్యచక్రం అనే సినిమాలతో పాటు ఆయన దర్శకత్వం వహించిన మరో చిత్రం - పాతాళ భైరవి
15. సముద్రాల జూనియర్ (రామానుజాచార్యులు) 100 సినిమాలకు పైగా పాటలు, మాటలు రాశారు. జయకృష్ణా ముకుందా మురారీ పాట కూడా ఈయన రచించినదే. ఆయన ఎక్కడ జన్మించారు? - రేమిడిచర్ల గ్రామం (తెలంగాణ)
16. పిల్లలమర్రి పినవీరభద్రుడి తల్లిదండ్రులు నాగ మాంబ, గాదిరాజు. ఆయన ఎక్కడ జన్మించారు? - పిల్లలమర్రి (సూర్యాపేట దగ్గర)
17. బుక్కపట్నం రామానుజాచార్యులు హైదరాబాద్ బులెటిన్, గారిసన్, డెయిలీ న్యూస్, తెలంగాణ దిన పత్రికలను స్థాపించారు. ఆయన స్థాపించిన మరో ఆంగ్ల పత్రిక పేరు? - దక్కన్ క్రానికల్
18. అచల సిద్ధాంతానికి చెందిన అరిగె రామస్వామి (1895-1973) సికింద్రాబాద్‌లో జన్మించారు. ఆయన హైదరాబాద్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల ఫెడరే షన్‌కు అధ్యక్షుడిగా పనిచేశారు. బూర్గుల మంత్రివ ర్గంలో (1954-56) డిప్యూటీ మినిస్టర్‌గా పనిచే శారు. ఆయన స్థాపించిన సంస్థలు ఏవి? - గురుమండలి, సునీతా బాలసమాజం
19. టంగుటూరు మండలానికి చెందిన బెల్లంకొండ రాయకవి మహాపండితుడు. ఆయన 16వ ఏటనే రెండు చంపూ కావ్యాలు రాశారు. ఆయన జీవితంలో మొత్తం ఎన్ని గ్రంథాలు రాశారు? - 143
20. కృష్ణమిశ్రుడి-ప్రభోధ చంద్రోదయం నాటకాన్ని పర్షియన్ భాషలోకి అనువదించినది ఎవరు? - బనవాలీదాస్ వలీ
21. మొగల్ చక్రవర్తి ఔరంగజేబుకు మార్గదర్శి, మతపర గురువు ఎవరు? - షేక్ సైపుద్దీన్
22. అక్బర్ సామ్రాజ్యంలో ఎన్ని పట్టణాలు, నగరాలు ఉన్నట్లు ఒక చరిత్రకారుని అంచనా? - 120 నగరాలు, 1200 పట్టణాలు
23. 'ఇండియా వాణిజ్యమే ప్రపంచ వాణిజ్యం. దాన్ని ప్రత్యే కంగా తన అదుపులో పెట్టుకునేవాడు ఐరోపాకు నియంత అవుతాడు.' అన్న రష్యన్ చక్రవర్తి ఎవరు? - పీటర్ ది గ్రేట్
24. అక్బర్ కాలంలో బానిసలకు, శ్రామికులకు దొరికే దినసరి కూలి ఎంత? - 3 లేదా 4 కాసులు
25. భగవద్గీతను అబుల్ ఫైజల్ ఏ భాషలోకి అనువదించాడు? - పర్షియన్
26. 1857లో స్థాపించిన బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ప్రథమ కార్యదర్శి ఎవరు? - దేవేంద్రనాథ్ ఠాగూర్
27. పీవీ నరసింహారావు తెలుగులోకి అనువాదం చేసిన 'అ బలా జీవితం' నవలకు మరాఠీ రచయిత ఎవరు? - హరినారాయణ ఆప్టే
28. ఐరోపాఖండ జాతీయ నాయకులైన మాజినీ, గారిబాల్డీ, కౌంట్ కపూర్, విలియం వారెస్ మొదలైన వారి గురించి ఎక్కువగా వ్యాసాలు రాసిన భారత పత్రిక ఏది? - సోమ్‌ప్రకాష్
29. బ్రిటిష్ ప్రభుత్వం దేశంలో ఎప్పుడు నాటి న్యాయస్థానాల శాసనం ఆధారంగా సదర్ దివానీ అదాలత్‌ను, ఫౌజ్‌దారీ అదా లత్‌లను రద్దుచేసి ఉన్నత న్యాయస్థానాలను స్థాపించింది? - 1861
30. ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపార వస్తువుల్లో ప్రధానమైన నీలిమందు పండించే రైతుల దుస్థితి గురించి పరీద్‌పుత్ అధికారి డబ్ల్యు ల్యాటోర్ ఏమన్నాడు? - రక్తపాత పద్ధతి
31. దీనబంధు మిత్రా రాసిన 'నీల్ దర్పణ్' నాటకాన్ని ఆంగ్ల భాషలోకి అనువదించినది ఎవరు? - మైఖేల్ మధుసూదన్ దత్తా
32. ప్రథమంగా భారత దేశంలో ఎవరి అధ్యక్షతన పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్థాపించబడింది? - చార్లెస్ అచిసన్
33. బొంబాయి రాజకీయ సంఘాన్ని స్థాపించినది? - ఫిరోజ్‌షా మెహతా, కేటీ తెలాంగ్, బద్రుద్దీన్ త్యాబ్జీ
34. 1868లో భారత రాజకీయాలపై ప్రథమంగా వెలువడిన గ్రంథం 'ఇండియన్ పాలిటీ'. ఈ గ్రంథాన్ని ఎవరు రాశారు? - జార్జ్ చెస్నీ
35. జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన ముస్లింలలో ప్రప్రథముడు బద్రుద్దీన్ త్యాబ్జీ. ఆయన కుటుంబం ఎక్కడి నుంచి వలసవచ్చి బొంబాయిలో స్థిరపడింది? - అరేబియా
36. 1931 మార్చిలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం కరాచీలో జరిగింది. గాంధీ-ఇర్విన్ ఒప్పందాన్ని ధృవప రిచే తీర్మానం నెహ్రూ ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించినది ఎవరు? - సర్దార్ వల్లభాయ్ పటేల్
37. నాడు లండన్‌లో భారతీయులు నడుపుతున్న ఏ పత్రిక దేశాన్ని హిందూ ఇండియా, ముస్లిం ఇండియాగా విభ జించే పని జరుగుతున్నదని మొదటిసారి ప్రకటించింది? - బాంబే క్రానికల్
38. బొంబాయిలో భారతీయుల యాజమాన్యంలో ఏర్పడిన మొదటి ముద్రణాలయం 'గుజరాతీ సమాచార్'ను 1812లో స్థాపించిన వ్యక్తి ఎవరు? - ఫర్దున్ జీ-మర్జ్‌బాన్
39. పాశ్చాత్య విజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన మాస పత్రికలు ఏవి? - కిరన్-ఉస్-సదాయిన్, ఫవాజ్-ఉస్-నజీరిన్
40. దక్షిణాఫ్రికాలో గాంధీజీ భారతీయుల ఓటుహక్కు కోసం 1894లో ఏ సంస్థను స్థాపించాడు? - నటాల్ ఇండియన్ కాంగ్రెస్
41. 1932 నవంబర్ 17 నుంచి 24 వరకు 3వ రౌండ్‌టేబుల్ సమావేశం లండన్‌లో జరిగింది. 46 మంది మాత్రమే పాల్గొన్న ఈ సమావేశంలో జాతీయ కాంగ్రెస్ అండ్ లేబర్ పార్టీ (ఇంగ్లండ్) పాల్గొనలేదు. ఈ సమావేశంలో ముఖ్యంగా దేనిపై నిర్ణయం తీసుకున్నారు? - మహిళా ఓటుహక్కు
42. బెంగాల్ విప్లవకారుడు జతిన్‌దాస్ 1929లో 63 రోజులు ఉపవాసం చేశాడు. 64వ రోజు మరణించాడు. ఆయన దీక్ష ఎందుకు చేశాడు? - జైల్లో అసౌకర్యాలపై
43. చిలుకూరి వీరభద్రరావు, గంటి లక్ష్మన్న, టంగుటూరి శ్రీరా ములు రాజమండ్రిలో బాలభారత సమితిని ఎప్పుడు నెల కొల్పారు? - 1907
44. బ్రిటిష్ కాలంలో ఓటుహక్కు రెండు విధాలుగా ఉండేది? అవి ఏవి? - బ్రిటిష్ ఇండియా ఓటు హక్కు రాష్ట్రాల ప్రత్యేకతగల ఓటుహక్కు
45. జమ్ముకశ్మీర్‌లో 1946లో పాలకుడు హరిసింగ్‌కు వ్యతిరే కంగా క్విట్ కశ్మీర్ ఉద్యమాన్ని చేసినది ఎవరు? - షేక్ అబ్దుల్లా

**పోటీ పరీక్షల ప్రత్యేకం**



46. భారత యూనియన్‌లో కలిసేది లేదని చెప్పిన జునా ఘడ్ సంస్థానాధిపతి ఎవరు? - సర్ మహాబత్‌ఖాన్ రసూల్‌ఖాన్
47. పాకిస్థాన్‌లో కలుస్తుందన్న జునాగఢ్ నవాబు నిర్ణ యాన్ని వ్యతిరేకిస్తూ బొంబాయిలో తాత్కాలిక పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినది ఎవరు? - శ్యామల్‌దాస్ గాంధీ
48. భారత స్వాతంత్ర్య బిల్లు ఇంగ్లండ్ కామన్ సభలో 1947 జూన్ 4న ప్రవేశపెట్టారు. అప్పటి ఇండియా రాజ్యకార్యదర్శి ఎవరు? - లార్డ్ లిస్టోవెల్
49. స్వామి దయానంద సరస్వతి ఏ మత గురువు దగ్గర దీక్ష తీసుకున్నాడు? - శృంగేరి పీఠాధిపతి పరమానంద సరస్వతి
50. కేశవ చంద్రసేన్ ప్రసంగాలవల్ల ప్రభావితుడైన శశి పాద బెనర్జీ బెంగాల్‌లో ఎప్పుడు సాధారణ ధర్మసభ అనే మత సంఘాన్ని స్థాపించాడు? - 1873
51. కలకత్తా నగరంలో మొదటగా వితంతు శరణాల యాన్ని స్థాపించి దేశంలో అనేక వితంతు సంస్కర ణలు తీసుకువచ్చినది ఎవరు? - శశిపాద బెనర్జీ
52. దక్షిణ భారతదేశంలో మొదటగా బ్రహ్మసమాజాన్ని స్థాపించిన వ్యక్తి? - కేశవ చంద్రసేన్
53. గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధిగాంచిన దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్ కామన్స్ సభకు ఏ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు? - ఫిన్స్‌బర్గ్
54. ముస్లింలను సంస్కరిస్తూ ఖురాన్ బోధనలకు అనుగు ణంగా ఉండాలని 'Back to Khuran' అనే పిలుపుని చ్చినది ఎవరు? - సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
55. 1883లో అలీఘర్ కళాశాల ప్రథమ ప్రధానోపాధ్యా యుడు థియోడర్-బెక్ ప్రోత్సాహంతో మహమ్మదీయ రక్షణ సమితిని స్థాపించినది ఎవరు? - సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
56. బ్రహ్మ సమాజానికి రాజా రామ్మోహన్‌రాయ్ తర్వాత నాయకత్వం వహించినది ఎవరు? - పండిత రామచంద్ర విద్యావాగీష్
57. చౌరాచౌరీ సంఘటనకు ముందు పోలీసుల కాల్పుల్లో బాగా గాయపడిన మాజీ సైనికోద్యోగి ఎవరు? - భగవాన్ అహీర్
58. భారత జాతీయ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్, రాజా శివప్రసాద్‌తో కలిసి పోటీగా ఏర్పాటు చేసిన సంస్థ పేరు? - యునైటెడ్ ఇండియన్ పేట్రియాట్ అసోసియేషన్
59. 1851లో 'రహ్నుమాయెమస్ దయానన్ సభ' అనే మత సంస్కరణ సంఘాన్ని స్థాపించినది ఎవరు? - నౌరోజీ పరందోజీ
60. బొంబాయిలో మొదటగా ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించిన పోరుడిగా పేరుగాంచినది ఎవరు? - ఖుర్షిద్ నారిమన్
61. పారశీక సమాజం అభివృద్ధి సంస్కరణల్లో (ఇండియాలో) భాగంగా అభ్యుదయ వర్గంవారు నడిపిన పత్రిక ఏది? - దిపారిశీ
62. చండీ శతకాన్ని సంస్కృతంలో రచించినది ఎవరు? - హర్షుని ఆస్థాన కవి బాణుడు
63. చంచల స్వభావి, విశ్వాస ఘాతుకుడు, పిరికి పంద, కుట్ర దారుడు అని చరిత్రకారులు చేత పిలిపించుకున్న మొగల్ చక్రవర్తి ఫరూక్ సియర్ ప్రేయసి ఎవరు? - లాల్ కున్వర్
64. హోం రూల్ సమితి సభ్యులుగా డా.అనిబిసెంట్‌తో ఢిల్లీకి వెళ్లి మాంటెగ్-చేమ్స్‌ఫర్డ్‌లను దర్శించిన తెలుగు స్వాతం త్ర్యోద్యమ నేత? - డా. కొండా వేంకటప్పయ్య
65. కడప జిల్లాలో ఉన్న గండికోట పినాకిని నది ఒడ్డున ఉన్నది. దీన్ని పరిపాలించిన మొదటి ముస్లిం ఎవరు? - మీర్ జుమ్లా
66. శ్రీకృష్ణ దేవరాయల మంత్రి తిమ్మరుసు రాజకీయ గురువు ఎవరు? - చిట్టి గంగనామాత్యులు
67. బుద్ధుడు తన మొదటి బోధనపూర్వ సహవాసులు ఐదు గురికి బోధించిన పట్టణానికి మరో పేరు? - ఇశి (సారనాథ్)
68. చంద్రగుప్తునిచేత మౌర్య సామ్రాజ్యం స్థాపింపజేసిన చాణ క్యుడు ఎక్కడ విద్యాభ్యాసం చేశాడు? - తక్షశిల విశ్వవిద్యాలయం
69. గణపతిదేవుని రెండో పుత్రిక కోట గుణపాంబను ఎవరు వివాహం చేసుకున్నారు? - కోట రుద్రరాజు బేతరాజు
70. గద్వాల సంస్థానానికి మూల పురుషుడు ఎవరు? - బుద్దారెడ్డి